క్లుప్తంగా

కేంద్ర ప్రభుత్వం కులగణన చేయాలి

నిజామాబాద్‌నాగారం: కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేపట్టాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాస రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో గోపిక, శ్రీనివాస్, రాజేంద్రసాగర్, అమరిక, నాగమణి, భారతి, దేవరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ


విద్యార్థులతో ఫౌండేషన్ సభ్యులు

సిరికొండ: మండలంలోని తూంపల్లిలో ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సభ్యులు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ప్యాడ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో రాములు, ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్, సభ్యులు యశ్వంత్, ప్రశాంత్, బాలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం


పూజలు చేస్తున్న భక్తులు

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగులో ఉన్న రామాలయంలో తొమ్మిదో వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

జాదూ రంగనాథ్‌కు అవార్డు


రంగనాథ్‌ను సన్మానిస్తున్న ప్రముఖులు


నిజామాబాద్ రూరల్: జిల్లా సీనియర్ మెజీషియన్ జాదూ యుగంధర్ రంగనాథ్‌కు సర్కార్ మెమోరియల్ అవార్డు లభించింది. ప్రఖ్యాత ఇంద్రజాలికుడు పి.సి. సర్కార్ జయంతిని పురస్కరించుకొని గురువారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సహకారంతో ఆర్కేస్ వండర్ వరల్డ్, తెలంగాణ మ్యాజిక్ ఆకాడమి సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ ఇంద్రజాలికుల వేడుకల్లో హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద, మ్యాజిక్ స్టార్ బోసుల చేతులమీదుగా రంగనాథ్ అవార్డును అందుకున్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని రంగనాథ్ అన్నారు.

కంట్రోలర్, ప్రిన్సిపాల్‌కు సన్మానం



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కె సంపత్‌కుమార్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ మామిడాల ప్రవీణ్‌ను శుక్రవారం వర్సిటీ నాన్ టీచింగ్ సిబ్బంది సన్మానించారు. ఇరువురిని వేర్వేరుగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయాగౌడ్ మాట్లాడుతూ.. వర్సిటీ అభివృద్ధిలో నాన్ టీచింగ్ సిబ్బంది, బోధనా సిబ్బందితో కలిసి సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అకౌంటెంట్ భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదవాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు బాగా చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని నిశిత కళాశాల చైర్మన్ నిఖిల్ అన్నారు. నగరంలోని నిశిత డిగ్రీ కళాశాలలో డాటా సైన్స్ చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు ఆట, పాటలతో అందరిని అలరించారు. కార్యక్రమంలో వినయ్‌కుమార్, రాజు, డాక్టర్ ఓంషేక్, స్వప్న, మధుసూదనచారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పరీక్ష అట్టల పంపిణీ

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి)లో ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు శుక్రవారం టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం పెన్నులు, పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. టాటా ఏఐఏ డైరెక్టర్ భరణి, సాయినాథ్, శ్యామ్ ప్రసాద్, హబీబ్, ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజ్ఞానంతోనే సమాజ ప్రగతి

- జాతీయ సైన్స్ దినోత్సవంలో వక్తలు
- విజేతలకు బహుమతులు అందజేత


రామకృష్ణ విద్యాలయంలో..


మోపాల్: సిర్‌పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను తిలకిస్తున్న ఉపాధ్యాయులు



మంచిప్ప జెడ్పీహెచ్ఎస్‌లో..


బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో..


వినాయకనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో..

మోపాల్/ నిజామాబాద్ అర్బన్/ నిజామాబాద్‌రూరల్/ సిరికొండ/ ధర్పల్లి/ డిచ్‌పల్లి: విజ్ఞానం అనేది వికసించే మానవ మేధస్సుకి దారి చూపుతుందని, వికసించిన విజ్ఞానమే సమాజానికి ప్రగతి బాట వేస్తుందని వక్తలు అన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో, తెలంగాణ యూనివర్సిటీలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నోబెల్ గ్రహీత సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 28ఫిబ్రవరి1928 రోజున భారతీయ భౌతిక శాస్త్రవేత్త సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకొంటున్నట్లు వక్తలు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. బోర్గాం(పి), సిర్‌పూర్, మంచిప్పలో ఉన్న జెడ్పీ హెచ్ఎస్‌లలో సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో హెచ్ఎంలు శంకర్, సాయిలు, సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు మూఢనమ్మకాలపై నాటిక రూపంలో ప్రదర్శనలిచ్చారు. సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందని విద్యాశాఖ మాజీ డిప్యూటీ డీఈవో కృష్ణారావు అన్నారు. నగరంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సైన్స్ డే వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. నగరంలోని వినాయకనగర్‌లో ఉన్న శ్రీచైతన్య పాఠశాల–2లో జాతీయ సైన్స్ డే నిర్వహించారు.

రూరల్ మండలంలోని తిర్మన్‌పల్లి ఉన్నత పాఠశాలలో, గుండారం ఉన్నత పాఠశాలలో సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సిరికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, సత్యశోధక్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలు, చిత్రాలు ఆకట్టుకున్నాయి. ధర్పల్లి మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో, డిచ్‌పల్లి మండలం రాంపూర్‌లో ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాలలో, ధర్మారం(బి)లో ఉన్న జీనియస్ హైస్కూల్‌లో, తెలంగాణ యూనివర్సిటీలో జాతీయ సైన్స్ డే వేడుకలు నిర్వహించారు.

క్యాంపస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ మామిడాల ప్రవీణ్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ధర్పల్లి: లిటిల్ హార్ట్స్ పాఠశాలలో..


డిచ్‌పల్లి: రాంపూర్ హైస్కూల్‌లో..


తెలంగాణ యూనివర్సిటీలో నివాళులు అర్పిస్తున్న తెయూ ప్రిన్సిపాల్, అధ్యాపకులు


తిర్మన్‌పల్లి ఉన్నత పాఠశాలలో..


సిరికొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మాట్లాడుతున్న హెచ్ఎం భోజరాం


గుండారం ఉన్నత పాఠశాలలో..


సత్యశోధక్ పాఠశాలలో బహుమతులు అందుకున్న విద్యార్థులు

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి


ప్రదర్శనలను తిలకిస్తున్న డీఈవో అశోక్

నిజామాబాద్‌నాగారం: నిత్య జీవన శైలిలో సైన్స్ చాలా ముఖ్యమైందని, విద్యార్థి దశ నుంచి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థ దివ్యాంగుల పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల పరిశోధనలు చేసినప్పుడు వారి మెదడులో శాస్త్రీయ దృక్పథం అలవడుతుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సోలార్ విద్యుత్ ప్రయోగం, జల విద్యుత్ ప్రయోగం, మానవ శ్వాస వ్యవస్థ ఇతర ప్రయోగాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్, సిద్దయ్య, జ్యోతి, రాజేశ్వరి, నర్ర రామారావు, సీడీపీవో సౌందర్య, విజయానందరావు తదితరులు పాల్గొన్నారు.


ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి


కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ, సీఐ, ఎస్‌హెచ్‌వోలు

నిజామాబాద్ రూరల్: ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పని సరి అని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అన్నారు. రూరల్ పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై వెంకయ్య శుక్రవారం పదవీ విరమణ పొందారు. కార్యక్రమానికి ఏసీపీ హాజరై మాట్లాడారు. అనంతరం ఏసీపీ వెంకట్‌రెడ్డి, రూరల్ సీఐ సురేశ్, ఎస్‌హెచ్‌వో మహ్మద్ ఆరిఫ్, సిబ్బంది వెంకయ్య దంపతులను సన్మానించారు.

ప్రమాదకరంగా మూల మలుపులు

- రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు
- సూచిక బోర్డులు కరువు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో వాహనదారులు


వాడి శివారులోని మూలమలుపు వద్ద ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు


హోన్నాజీపేట్ వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

ధర్పల్లి: నిత్యం వాహనదారుల రాకపోకలతో రద్దీగా ఉండే రోడ్లు మూల మలుపులతో ప్రమాదంగా మారాయి. గత ప్రభుత్వం రోడ్డుకు ఇరువైపులా హరితహారంలో భాగంగా పెట్టిన చెట్లు రోడ్డు సగభాగం వరకు విస్తరించాయి. దీంతో వాహనదారులు మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

మండలంలోని హోన్నాజీపేట్, వాడి గ్రామానికి వెళ్లే మార్గంలో పలుచోట్ల మూలమలుపులు ఉన్నాయి. చెట్లు, ముళ్ల పొదలు ఏపుగా పెరిగిన చోట మూల మలుపు కనిపించని పరిస్థితి నెలకొంది. సిరికొండ మండలం గడ్కోల్, తూంపల్లి, కొండాపూర్, పాకాల, గడ్డమీద తండా, ధర్పల్లి మండలం కర్నల్ తండా, నడిమి తండా, కొట్టల్‌పల్లి, హోన్నాజీపేట్ పలు గ్రామాల నుంచి వందలాది వాహనదారులు నిత్యం ధర్పల్లి మండల కేంద్రం పాటు జిల్లా కేంద్రానికి రాకపోకలు ఈ మార్గం గుండానే కొనసాగిస్తారు. గడ్కోల్ నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గంలో హోన్నాజీపేట్ పెద్దమ్మ ఆలయం, వాడి గ్రామం వద్ద మూడు ప్రమాదకర మూలమలుపులు ఉన్నాయి. ఇక్కడ మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా చెట్లు భారీగా పెరిగాయి. దీంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవుతున్నారు. ఈ మూల మలుపుల వద్ద గతంలో వాహనాలు ఢీకొని గాయపడ్డ పలువురు మృతి చెందిన ఘటనలు ఉన్నాయి. మూల మలుపుల వద్ద వాహనదారులకు రోడ్డు స్పష్టంగా కనిపించేలా చెట్ల కొమ్మలు, ముళ్ళ పొదలు తొలగించి, అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాగే వేగ నియంత్రణకు రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. ఇకనైనా అధికారులు స్పందించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చెట్ల కొమ్మలు తొలగించాలి



మూల మలుపుల వద్ద వాహనదారులు ప్రమాదాలకు గురై ఇప్పటికే పలువురు మంచానికే పరిమితమయ్యారు. మూల మలుపుల వద్ద ఉన్న చెట్ల కొమ్మలు, పొదలను వెంటనే తొలగించాలి. అధికారులు చొరవ తీసుకొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి.

– తిరుపతి, వాహనదారుడు, కర్నల్ తండా

మేరు సంఘ సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నిస్తా


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- ఘనంగా టైలర్స్ డే

నిజామాబాద్‌నాగారం: మేరు సంఘ సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నిస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం జాతీయ టైలర్స్ డే సందర్భంగా ఆదర్శనగర్ మేరు టైలర్స్ అసోసియేషన్ సభ్యులు స్థానిక మేరు సంఘంలో టైలర్స్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించే విధంగా విశ్వకర్మ యోజన పథకం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా కుల వృత్తులు చేసుకునేవారికి చేయూతగా పని నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణ తరగతులు, శిక్షణ సమయంలో రూ. 500 ఉపకారవేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగకిషన్, జిల్లా అధ్యక్షుడు సోమహనుమంతరావు, దశరథం, గడుగు రోహిత్, ఎర్రం సుధీర్, మేరు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్‌తో ఆర్థికంగా అభివృద్ధి


కపిల మహిళా సొసైటీ అధ్యక్షురాలు గోపికను సన్మానిస్తున్న సభ్యులు

నిజామాబాద్ రూరల్:టైలరింగ్‌తో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని కపిల మహిళా సొసైటీ అధ్యక్షురాలు టి గోపిక అన్నారు. శుక్రవారం కపి ల మహిళ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని సుభాష్‌నగర్‌లో టైలరింగ్ డేను ఘనంగా నిర్వహించారు. గత 30 ఏళ్లుగా మహిళలకు టైలరింగ్‌పై శిక్షణ ఇస్తూ అందరికి ఆదర్శవంతగా గోపిక నిలుస్తోందని సొసైటీ సభ్యులు వివరించారు. అనంతరం గోపికను సొసైటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కళావతి,స్వాతి,శ్వేత,నాగమణి, రాధ, ప్రవళిక, సందీప, మేఘన, సుమ, చంద్రిక, మానస, సారిక, సుష్మ, రజిత శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో..

ధర్పల్లి: మండల కేంద్రంలో మేర కులస్తులు ప్రపంచ టైలర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. పలువురు దర్జీలను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్, రెబ్బ కిషన్, శ్రావణ్, శ్రీనివాస్, సతీశ్, సంతోష్, సందీప్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పన్ను వసూలు


అనుమతి లేని దుకాణాన్ని సీజ్ చేస్తున్న అధికారులు

నిజామాబాద్ సిటీ: బల్దియా పరిధిలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు శుక్రవారం ఆస్తి పన్ను వసూలు చేశారు. మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, రెవెన్యూ సిబ్బంది వినాయక్‌నగర్, పులాంగ్ తదితర ప్రాంతాల్లో పన్ను వసూలు చేపట్టారు. అనుమతి లేని ఐస్‌క్రీమ్ షాప్, ఫెస్టిసైడ్ దుకాణాన్ని సీజ్‌చేశారు. వినాయక్‌నగర్‌లోని విశాల్‌మార్టుకు పన్ను చెల్లించాలని సూచించారు. రూ.20 లక్షల వరకు పన్ను వసూలైనట్లు అధికారులు తెలిపారు.

మహాసభకు తరలి రావాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇందల్వాయి: బోధన్‌లో ఈ నెల 5న నిర్వహించే జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘాల మహాసభకు కార్మికులు తరలి రావాలని జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రావు కోరారు. ఇందల్వాయి మండల కేంద్రంలో శుక్రవారం సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్‌రెడ్డి, నాగార్జున, అంజి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,200	వెండి(కిలో)	1,00,500
22 క్యారెట్స్	81,900	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	130
		లైవ్	80
స్కిన్‌లెస్	150	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-11.00.4.40.7.30. 10.20 - అగత్యా(తెలుగు)-1.40
స్క్రీన్-2	అగత్యా(తెలుగు)-11.00, 4.40 మజాకా(తెలుగు)-1.45, 7.35, 10.30
స్క్రీన్-3	గార్డ్(తెలుగు)-10.50 రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్(తెలుగు)-1.40, 7.30 శబ్దం(తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-10.05 మజాకా(తెలుగు)-1.25 టర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.30, 7.40, 10.50
స్క్రీన్-2	మజాకా -10.00,4.15 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-1.05 ఛావా(హిందీ)-7.20, 10.40
స్క్రీన్-3	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-9.40 ఛావా(హిందీ)-12.50 తండేల్(తెలుగు)-4.10, 10.20 మజాకా(తెలుగు)-7.15
స్క్రీన్ -4	ఓయ్(తెలుగు)-10.05 జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-1.30 ఛావా(హిందీ)-4.20 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 7.40 మజాకా(తెలుగు)-10.40
లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	మజాకా(తెలుగు)
నటరాజ్	ఛావా(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)